## కలెక్టర్‌ను కలుసుకున్న చైర్మన్ రాంపాల్



కలెక్టర్‌కు మొక్కను ప్రధానం చేస్తున్న చైర్మన్ రాంపాల్‌నాయక్

ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:
ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్ శుక్రవారం రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ హరీష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్ కలెక్టర్‌ను కలుసుకుని మొక్కను ప్రధానం చేసి పరిచయం చేసుకున్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని చైర్మన్ రాంపాల్‌నాయక్ ఆకాంక్షించారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



రామలింగేశ్వరస్వామి సేవలో మంత్రి మల్లారెడ్డి,ఎంపి సంతోష్‌కుమార్



యాగశాలలో ప్రత్యేక పూజలు చేస్తున్న వేద పండితులు

# శ్రీ రామలింగేశ్వరస్వామి సేవలో మంత్రి మల్లారెడ్డి,ఎంపి సంతోష్‌కుమార్

కీసర,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:
కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి,ఎంపి సంతోష్‌కుమార్‌లు శుక్రవారం దర్శించుకున్నారు.వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు శాలువాతో సన్మానించి ఆశీర్వచనం చేశారు. అనంతరం కీసర పెద్దమ్మ చెరువు వద్ద గల ఈకో పార్కులో చెట్లను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కేసీఆర్ ఆద్వర్యంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.గత రెండు సంవత్సరాలుగా కరోనా కారణంగా కీసరగుట్టకు భక్తులు సరిగా రాలేదని ఈ సారి మహశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్‌లు నాయకపు మాధురి,పిడిశెట్టి పెంటయ్య,ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,ఫిర్జాధిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,నాయకులు రాయిల శ్రావణ్ కుమార్‌గుప్తా,కొత్త భాస్కర్ గౌడ్,దుర్గం సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రామలింగేశ్వరుడికి ఘనంగా రుద్రస్వాహకార హోమం :**
శ్రీ భవానీ రామలింగేశ్వ స్వామికి శుక్రవారం ఘనంగా రుద్రస్వాహకార హోమం నిర్వహించారు.స్వామివారికి బిల్వార్చన, ప్రదోష కాల పూజ,నీరాజన,మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వినియోగం,శ్రీ స్వామివారు కీసర గ్రామం నుండి కీసరగుట్టకు విచ్చేశారు.వేద పండితులు యాగశాలలో ప్రత్యేక పూజలు చేశారు.బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు స్వామివారిని భక్తులు అధికంగా విచ్చేసి దర్శనం చేసుకున్నారు.

**కీసరగుట్టలో నేటి పూజా కార్యక్రమాలు :**
కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 4 గంటలకు మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం,6 గంటలకు సామూహిక అభిషేకములు (కళ్యాణమండపంలో),9 గంటలకు రుద్రస్వాహకార హోమం,రాత్రి 8 గంటలకు నందివాహన సేవ,రాత్రి 10 గంటలకు భజనలు,రాత్రి 12 గంటలకు శ్రీ రామలింగేశ్వరస్వామి వారికి సంతత ధారాభిషేకం (లింగోద్భవ కాలములో) తదితర పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి.

# అపరభగీరథుడు సీఎం కెసిఆర్

### - తాండూరులో అట్టహాసంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### - రక్తదానం చేసిన బిఆర్ఎస్ నేతలు



క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు చేస్తున్న నేతలు.

తాండూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ప్రధాత, అపరభగీరతుడు సీఎం కేసీఆర్ అంటు పలువురు బిఆర్ఎస్ నేతలు కొనియాడారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు తాండూరులో అట్టహాసంగా నిర్వహించారు. తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ జన్మదిన సంబురాలు అంబరాన్నంటాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సేవకార్యాక్రమాలు విన్నూత్నంగా శుభాకాంక్షలు చెబుతూ అభిమానం చాటుకున్నారు. వాడవాడలా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, మార్కెట్ కమిటీ ఇంచార్జ్ చైర్మన్ విఠల్‌నాయక్, ఎంపీపీలు అనురాధ, బాలేశ్వర్‌గుప్తా, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి, పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యూం), మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, ఎం.శ్రీనివాస్ తదితరులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. తాండూరు ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి స్ఫూర్తితో పార్టీ నేతలు, యువకులు పట్టణంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు పట్టణంలోని వివిద దేవాలయాల్లో నేతలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. సీఎం కేసీఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయా దేవుళ్లను వేడుకున్నారు. అనంతరం వివిద వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లు, నేతలు కేక్ కట్ చేస్తూ, సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ అపరభగీరథుడు అంటు కొనియాడారు. అనంతరం పాతతాండూరు బస్తీ దవాఖానలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సీఎం కేసీఆర్ జన్మదిన సంబురాలతో తాండూరు ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఆసుపత్రిలో కర్తదాన శిబిరంలో నేతలు.

## పెంజర్ల రైతులకు న్యాయం చేయాలి



కొత్తూర్ తహసీల్దార్‌కు వినతి ప త్రం అందజేసిన రైతులు

కొత్తూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :
కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామ రైతులు వారి భూములు గతంలో పట్టగా ఉండి మధ్యంతరాన అసైన్డ్ భూమిగా మారింది. దీనిపై తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్ రాములకు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్లితే.... సర్వే నెం.2005లో గల భూములు 1954-55 నుండి 1989 వరకు రికార్డు ప్రకారం పట్టగా ఉందిన. 1989 నుండి అసైన్డ్ భూమిగా మారింది. అప్పటి నుండి 2016లో ధరణిలో కూడా అసైన్డ్ భూమిగా మార్చారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొంతమంది రైతుల వద్ద ఇట్టి భూమి పాసుపుస్తకాలు తీసుకుని కొన్ని డబ్బులు రైతులకు ఇచ్చి పట్టా మార్పిడి కింద వారి పేర్ల మీద కలెక్టర్ దరఖాస్తు చేసే ఫారంలో రైతుల ఫోన్ నెంబర్లు కాకుండా వెంకటరత్నం, సురేష్, అదే గ్రామానికి చెందిన కావలి శేఖర్‌లు కుమ్మకై 99సంవత్సరాల లీజ్ అగ్రిమెంట్ చేసుకుని రైతుల పేర్ల మీద పట్టారాకుండా, రైతులకు ఎలాంటి మేసేజ్‌లు వారికి వచ్చే విధంగా కలెక్టర్‌కి పట్టా పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేశారు. వేరే వారిది ఒకే నెంబర్‌తో దరఖాస్తు చేయడం జరిగింది. దీనివల్ల భూమి పట్ట మారినట్టుగా రైతులకు తెలిసే అవకాశం లేదు. కావున దరఖాస్తులన్నింటిని తిరస్కరించాలని కోరారు. అలాగే రైతులు దరఖాస్తు చేసుకుంటే వారి సమక్షంలో పట్టగా మారువాలని కోరారు. ఈపట్టాల్లో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని కోరారు.

## ఇండ్ల స్థలాలు ఇవ్వకపోతే కెసిఆర్‌ను గద్దె దింపడం ఖాయం

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి హెచ్చరిక



చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వెసుకుని కుర్చున్న సిపిఐ నాయకులు

చేవెళ్ళ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
పేదలకు ఇళ్ల స్దలాలు ఇచ్చి అదుకోకుంటే సిఎం కెసిఆర్‌ను గద్దె దింపడం ఖాయమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి హెచ్చరించారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలొని ప్రభుత్వ స్థలం సర్వేనంబర్ 75లో గుడిసెలు విసుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి మాట్లాడుతూ పేదలకు ఇండ్లస్దలాలు ఇప్పించడమే సిపిఐ లక్షమన్నారు. ఇండ్ల స్దలాలను ఇచ్చి పేదలను అదుకోవాలన్నారు. పేదలకు ఇండ్ల స్దలాలను ఇప్పించేవరకు పోరాటంను అపేదిలేదన్నారు. పేదల కోసం పోరాటాలు చేస్తున్న తమపై ఎన్ని కెసులు నమోదు చేసిన భయపదేది లేదన్నారు. పేద ప్రజల కోసం జైలు వెల్లేందుకు కూడ సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి,మక్బుల్, అంజయ్య, సుధాకర్‌గౌడ్, మాధవి, మంజూల, క్రిష్ణాగౌడ్, లక్ష్మన్‌గౌడ్, మహేందర్‌రెడ్డి,శివయ్య, మల్లేష్, మంజూల తదితరులు పాల్గోన్నారు.

## నేడు రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :
నేడు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని చిన్నశంకర్‌పల్లి వార్డులో ఉన్న రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్బంగా ప్రత్యేక పూజకార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9గంటలకు శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు, రాత్రి 12గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు.



రాజరాజేశ్వర స్వామి

# పక్కా ఇండ్లు ఇవ్వని ప్రభుత్వాన్ని పక్కకు పెట్టండి

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్

కొందుర్గు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :
నిరుపేదలకు కట్టుకోవటానికి పక్కా ఇండ్లు మంజూరు చేయాని బీఆర్ఎస్ ప్రభుత్వాని పక్కకు నెట్టి వేయాలని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ప్రజలను కోరారు. శుక్రవారం మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ తాండలో హాత్ సే హాత్ జోడో యాత్రను ప్రారంభించారు. అనంతరం రామన్నగూడ తాండ, చిలుబాయి తాండ, చిన్న ఎల్కిచర్ల, బుడ్డదుర్లతాండ, శ్రీరంగాపూర్, సోమారంపాడ్, రాంచంద్రాపూర్, పులుసు మామిడి, పర్వతాపూర్ గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి రాష్ట్రానికి, దేశానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలను వివరించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఎన్నో హామీలను విస్మరించారని ఆయన ఆరోపించారు. ఎంతో మంది పేద ప్రజలు ఇండ్లు, నిర్మించుకోనుటకు డబ్బులు లేక ప్రభుత్వం నిధుల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తే ఎంతో మంది ఇండ్లను నిర్మించుకొని అందులోనే జీవిస్తున్నారని వివరించారు. వైఎస్ఆర్ ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ ఉచిత విద్యుత్, ఫీజ్ రియాంబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు.



వీర్లపల్లి శంకర్‌కు బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్న గ్రామ మహిళలు

**చలించిన శంకర్ ఇంటి నిర్మాణానికి హామీ**
హత్ సే హత్ జోడోలో భాగంగా శుక్రవారం చిన్నఎల్కిచర్లలో తిరుగుతుండగా జోను జంగయ్య ఇంటికి వీర్లపల్లి శంకర్ వెళ్లాడు. అతని కూలీపోయిన ఇంటిని చూసి ఆయన చలించిపోయారు. అతని భార్య చచనిపోయిందని జంగయ్య ఆనారోగ్యంతో ఉన్నాడని, ఇద్దరు పిల్లలను పోషించలేని స్థితిలో ఉన్నాడని చుట్టూ ప్రక్కల వారు తెలిపారు. అందుకు ఆయన స్పందించి మానవతా దృకపతంలో ఇంటిని నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చి అప్పుడే కొబ్బరి కాయ కొట్టారు. దాంతో గ్రామస్తులు శంకర్ హామీ పట్ల హర్షం చేశారు.

**ఘన స్వాగతం పలికిన గిరిజనలు**
జోడో యాత్రకు వచ్చిన వీర్లపల్లి శంకర్‌కు అయోధ్యపూర్ తాండలో గిరిజనులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మహిళలు నొదుట కుంకుమ తిలకం దిద్ది హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ మంజూలగౌడ్ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, నర్సింలు నాయక్, మరాటి లింగం, చెదురుపల్లి నర్సింలు, మహేందర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, నర్సింలు నాయక్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెం వజ్రమ్మ, పుర రమేష్, శ్యాంసుందర్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తి ప్రధాన రోడ్డును మరమ్మతు చేయాలని గ్రామస్తుల ధర్నా

యాచారం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :
నందివనపర్తి ఊరు పోలిమర నుండి చివర వరకు ఉన్న అర్అర్‌బి ప్రాధాన రోడ్డు మరమత్తులు నోచుకోక గుంతలమయమై అద్వానంగా ఉందని మరమత్తులు చేయాలని శుక్రవారం గ్రామస్తులు ముగ్గురు వార్డు సభ్యులు,మాజి సర్పచ్,బిజెపి నాయకులు రోడ్డు పై ధర్న నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా మాజి సర్పంచ్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ..గ్రామంలో ప్రధాన రోడ్డు అద్వనంగా ఉందని ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఉందని సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే తాత్కలిక మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఇబ్రహింపట్నం నియోజకవర్గంలోనే నందివనపర్తి దేవాలయాలకు నిలయమని నేడు శివరాత్రి పర్వదినాన గ్రామానికి వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని అందుకు అద్వానంగా ఉన్న రోడ్డును మరమత్తులు చేయకపోగా ఇబ్బందులకు గురిచేడయం బాదకరమని అన్నారు.కోటి రూపాయలతో నూతన రోడ్డు నిర్మాణం చెపట్టడం దేవునికెరుక కాని నేడు మరమత్తులు చేయడం విస్మిరించడం భాదకరమన్నారు.గత కోన్ని సంవత్సరాలుగా రోడ్డు గుంతలమయమై ఉండడంతో వచ్చిపోయో ప్రయాణికులలో ముఖ్యంగా గర్భిణిలు,వృద్దులు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయితి నుండి వేలకు వేల రూపాయలు ఖర్చుచేస్తుంటారు,చిన్న రోడ్డు మరమత్తు చేయడంలో ఎందుక జాప్యం జరుగుతుందో అని సందేహం వ్యక్తం చేశారు.తక్షణమే సంబందిత అధికారులు,ప్రజాప్రతినిధులు మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే మరోమారు భారతీయ జనతపార్టి ఆద్వర్యంలో పెద్దఎత్తున అందోళన చెపడుతామని హెచ్చరించారు.అందోళన చెపట్టిన వారిలో వార్డు సభ్యులు కోందాపురం నాగరాజు,కోందురి రామనాథం, గడ్డం దయాకర్, భారతీయ జనతపార్టి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్,పెరుమండ్ల విక్రం,ఎడ్ల శ్రీకాంత్,పంతం మధుకర్,సీనియర్ నాయకులు పంది శ్రీరాములు,నుకం కృష్ణ,జాపాల శ్రీనివాస్,ఓంగురి శ్రీకాంత్,శ్రీకాంత్, పంబాల శివాజి,హరి నవిన్ గ్రామస్తులు పాల్గోన్నారు.



రోడ్డు మరమత్తులు చేయాలని ధర్న నిర్వహిస్తున్న గ్రామస్తులు

# మహాశివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబు

### -జోరుగా పళ్ల విక్రయాలు..పెరిగిన ధరలు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:
మహాశివరాత్రి సందర్బంగా మండలంలోని పలు శైవక్షేత్రాలు ముస్తాబు చేశారు. శివరాత్రి రోజున భక్తులు శివాలయాలకు వస్తుండటంతో ప్రజాప్రతినిధులు, ఆలయకమిటీల సభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయాలకు రంగులు వేసి మామిడి తోరణాలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. శివలింగాలకు భక్తులు అభిషేకాలు, ఇతర పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఘట్‌కేసర్‌లోని భవాని హరిహరక్షేత్రం, లింగాలకుంట శ్రీస్వయంభూ నాగలింగేశ్వరస్వామి, శివారెడ్డిగూడ శ్రీదండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ-మల్లికార్జునస్వామి, ఎన్ఎఫ్‌సీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వరగిరిక్షేత్రం,కొండాపూర్‌లోని శివాలయం, ఎదులాబాద్‌లోని శివాలయం, శ్రీభమరాంబమల్లికార్జునస్వామి, వెంకటాపూర్‌లోని శివాలయంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

**ఊపందుకున్న పళ్ల అమ్మకాలు**
ఘట్‌కేసర్‌లోని రహదారిపై పలు చోట్ల పళ్ల దుకాణాలు వెలిశాయి. టెంట్లు వేసుకొని వ్యాపారులు వివిధ రకాల పండ్లను విక్రయిస్తున్నారు. శివరాత్రి ఉపవాసదీక్షలు విరమించిన ప్రజలు పళ్లు తీసుకునేందుకు కొనుగోళ్లు చేస్తున్నారు. పుచ్చ, తర్బుజ, ద్రాక్ష, సంత్ర, చిలగడదుంప, ఖర్జూరం, దానిమ్మ, ఆపిల్, జామ పళ్లతో పాటు ప్రమిదల, పూల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పండుగ సందర్భంగా వ్యాపారులు పూలు, పండ్ల ధరలను పెంచి అమ్మకాలు జాగిస్తున్నారు.



ఘట్‌కేసర్‌లో రహదారిపై పండ్ల విక్రయాలు

# నేడు మహాశివరాత్రి

### -శివనామస్మరణలో మారుమోగుతున్న శివాలయాలు

### -విద్యుత్ దీపాలతో ఆలయాల ముస్తాబు



శామీర్‌పేటలోని శివాలయం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని విద్యుత్ దీపాలతో స్వాగతోరణాలు అలంకరించిన దృశ్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త
మహాశివరాత్రి పండుగ శనివారం జరుగుతున్నందున శివాలయాలు అన్ని కూడ శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలు, శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయాలు, హనుమాన్ దేవాలయాలు అన్ని కూడ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాలను ముస్తాబు చేశారు. భక్తి పాటలతో ఆలయాలు శివనామస్మరణతో మారుమోగుతున్నాయి. శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని శివాలయాలలో పలు గ్రామాల్లో శివకళ్యాణమహోత్సవాలు కూడ శనివారం నిర్వహించటం జరుగుతుంది. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీ పరిధిల్లోనూ వివిధ గ్రామాల్లో శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం పెద్ద ఎత్తున భక్తులు శివాలయాలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించటం,భక్తులు ఉపవాసాలు ఉండి పూజలు చేయటం జరుగుతుంది. భక్తుల రాక సందర్భంగ వివిధ గ్రామాల్లో నిర్వాహకులు ఆలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పర్వదిన పండుగను పురస్కరించుకుని భక్తులు భక్తి శ్రద్దలతో ఉపవాసాలు దీక్షలో ఉండి శ్రీశివున్ని కొలుచుకోనున్నారు. ఆలయాల్లో ప్రధాన పూజారుల ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భంగ ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. శ్రీ భవాని రామలింగేశ్వరస్వామికి, శివునికి అర్చనలు, అభిషేకాలు పూజారులు నిర్వహించనున్నారు. భక్తులు పండ్లు,ఫలాలు శ్రీస్వామి వారికి సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి నీళ్లుపోస్తున్న కౌన్సిలర్ బి. హరిప్రసాద్‌రావు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని కౌన్సిలర్, టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ హరితహారంలో భాగంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించినట్లు తెలిపారు. మొక్కలు నాటడమనేది ప్రతి ఒక్కరి బాధ్యతయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌తో పాటు సంస్కృతి టౌన్‌షిప్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఫసక్ శశి, లక్ష్మణ్‌రావు, రంగారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన చంద్రశేఖర్‌రెడ్డి



ముఖ్యమంత్రికి సుభాకాంక్షలు తెలుపుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బికలంటి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా ప్రాణాలను పనంగా పెట్టి పని చేసిన కేసిఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరం ఉందని గుర్తు చేశారు. అయన కారణ జన్మడు అని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సేవలు దేశంలో ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ది పదంలో నడపాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయో రోజుల్లో డీల్లి ఎర్రకోట పై బిఆర్ఎస్ జెండా ఎగరడం కాయమని దీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణతో సమన్వయంతో ముందుకు సాగుతుందని భవిషత్‌లో దేశంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం కాయమన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### మేడ్చల్ ఎంపిపి రజిత, జడ్పిటిసి శైలజ



కంటివెలుగు కార్యక్రమంలో అద్దాలు అందజేస్తున్న ఎంపిపి రజిత, జడ్పిటిసి శైలజ

**మేడ్చల్, ఫిబ్రవరి 17. ప్రభాతవార్త ః** కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డిలు అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ సురేందర్ ముదిరాజ్‌తో కలిసి ఎంపిపి, జడ్పిటిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేయాలని సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి పేదల కండ్లలో వెలుగు నింపారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు సదానందగౌడ్, సుదర్శన్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, గణేష్ యాదవ్, నాయకులు రవీందర్‌గైడ్, సంతోష్ బాను, రాజ్‌గోపల్‌రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ పేదల పాలిట వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 17. ప్రభాతవార్త ః** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన సువర్ణకు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వార మంజూరైన రూ 60, సుజాతకు రూ 60 వేలు, నర్సింహకు రూ 53 వేలు, సత్యనారాయణకు రూ. 40 వేలు పోశెట్టికి రూ 36 వేలు చెక్కులను చైర్ పర్సన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్, హేమంత్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, వీణ. బిఆర్ఎస్ మున్సిపల్ అద్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు

### -చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరిక

**చేవెళ్ళ,ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వేనంబర్ 75లో అక్రమంగా కబ్జా చేసిన కబ్జాదారులపై క్రిమినల్ కెసులు నమోదు చేశామని చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రవేశించి గుడిసెలు వెసేందుకు ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు పిర్యాదు మెరకు చర్యలు తీసుకన్నామని తెలిపారు. ప్రభుత్వభూమిలోకి అక్రమంగా ప్రవేశించిన వారిపై క్రిమినల్ కెసులు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా ప్రవేశించి గెడిసెలు వెసిన సాంబశివరావు, రామస్వామి, ఎం.సుదాకర్‌గౌడ్, మల్గారి సత్తిరెడ్డి, ఇ.క్రిష్ణాగౌడ్, వడ్ల సత్యనారాయణ, పి.జంగయ్య, మంగళి వినోద, మంగళి కుమార్ మరియు ఇతరులపై కెసులు నమోదు చేశామని తెలిపారు. ఇంకా ఎవరైన ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకుటే కెసులు నమోదు చేస్తామన్నారు.

# సిఎం కెసిఆర్ జన్మదినం..పండ్లు పంపిణీ



ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్‌పార్టీ నాయకులు



శామీర్‌పేట ఆరోగ్య కేంద్రంలో పండ్లు వంపిణీ చేసిన మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ తదితరులు

### ఘట్‌కేసర్‌లో

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రిలో మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు, నాయకులు పలు వార్డులోని రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులుగౌడ్, కడుపోల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ పోతబత్తిని స్టీవెన్, మాజీ ఎంపిటిసి చిలూ క్రి గోపాల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కందట్ల పద్మారెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సల్లూరి నర్సింగ్‌రావు, మహిళా అధ్యక్షురాలు పైళ్ల అండాలు, బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరి శంకర్, నాయకులు అబ్దుల్‌అజీజ్, పల్లె విజయ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్‌లో

**బోడుప్పల్, ఫిబ్రవరి 17 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ఉద్యమ రథసారథి, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర పార్టీ కార్యదర్శి మీసాల క్రిష్ణ, నాయకుడు కాటపల్లి రాంచంద్రారెడ్డి, కార్పోరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్పోరేటర్లు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### శామీర్‌పేట మండలంలో

**శామీర్‌పేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** శామీర్‌పేట ఆరోగ్య కేంద్రంలో సిఎం కెసిఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని రోగులకు శామీర్‌పేట మండల జడ్పీటిసి సభ్యురాలు ఎం. అనితలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల రైతుబంధు అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, పలువురు పార్టీ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు మేడి రవి, పలువురు వార్డుసభ్యులు, పార్టీ నాయకులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు. శుక్రవారం శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ ఉపసర్పంచు ఎన్.రమేశ్, పలువురు వార్డుసభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అనాథ ఆశ్రమంలో

శామీర్‌పేటలోని మాతృశ్రీ హోల్డ్‌జ్ హోమ్‌లో సిఎం కెసిఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొని పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. శుక్రవారం శామీర్‌పేటలోని మాతృశ్రీ హోల్డేజ్ హోమ్‌లో ఉంటున్న అనాథ వృద్దులకు, పలువురికి వారు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్య యాదవ్, డైరక్టర్ వి.భూమిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాబు, పవన్, చాంద్‌పాష, నర్సింహ్మారెడ్డి, సాజిద్, అంజనేయులు, వెంకటేశ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, వెంకటరమణ, మధు, బాలేశ్, మల్లేశ్, ఎల్లయ్య, మహేశ్, హోమ్ ఇంచార్జి నర్సింహ్మ, వృద్దులు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, బి.శశికాంత్, బి.వెంకటేశ, నిసార్ ఆహ్మద్‌ఖాన్ పలువురు నాయకులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

### మేడ్చల్ మండలంలో

**మేడ్చల్, ఫిబ్రవరి 17. ప్రభాతవార్త ః** మేడ్చల్ మండలంలో సీఎం కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. రోజు సందర్భంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డిలు స్థానిక నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ పిఎసిఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, ఉప సర్పంచ్ పెంటమ్మ, నాయకులు శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు సదానంద్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, గణేష్ యాదవ్, నాయకులు రవీందర్‌గైడ్, సంతోష్ బాను, రాజ్‌గోపల్‌రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని మాతృశ్రీ హోల్డేజ్ హోమ్‌లో పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న నాయకులు

### గుండ్లపోచంపల్లిలో....

గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ముందు సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయన పుట్టిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున్, హేమంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, వీణ. బిఆర్ఎస్ మున్సిపల్ అద్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్‌లో అన్నదాన కార్యక్రమంసీఎం పుట్టిన రోజు సందర్బంగా మేడ్చల్ పట్టణంలో మల్లికార్జున స్వామి సేవాల సంస్థ ఆద్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఎంతో మంది పేదలను ఆదుకున్న మహానుబావుడని, ఆయన చేసిన ప్రజా ప్రయోజన కార్యక్రమాలతో ఇంటింటికి లబ్ది చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు బాల్ మల్లేష్, చంద్రశేఖర్, అజ్మత్‌ఖాన్, సోను, నాగేష్ కుమార్, సంస్థ ప్రతి నిదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

### ..మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే సిఎం కేసిఆర్ ధ్యేయమని మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్‌పార్టీ కార్యాలయంలో సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సంక్షేమ పథకాల అమలులో సిఎం కేసిఆర్ సుపరిపాలన దక్షుడని కొనియాడారు.కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య, రైతుబందు సమన్వయ సమితి అధ్యక్షుడు క్రిష్ణగౌడ్, పెద్దేముల్ బిఆర్ ఎస్‌పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై.ప్రసాద్, మదనంతాపూర్ సర్పంచ్ గోవర్ధన్, మంబాపూర్ యంపిటిసి వై.శ్రీనివాస్, యువనాయకులు బంగ్లా రఘు, శ్రీనివాస్‌గౌడ్, రాంప్రసాద్, వెంకట్, హర్షవర్ధన్‌రెడ్డి, ధన్‌రాజ్ పాల్గొన్నారు.

## దృష్టిలోపాలను కంటివెలుగుతో తీర్చుకోవాలి



గుంటిగూడెంలో కంటివెలుగు శిభిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** కంటివెలుగు కార్యక్రమంలో అందిస్తున్న కళ్లజోళ్లతో దృష్టిలోపాలు దూరం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పపర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 7వ వార్డు పరిధి గుంటిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని శుక్రవారం వారు సందర్శించారు. 18 పైబడిన వారు నేత్ర పరీక్షలు చేసుకుంటే సమస్యను బట్టి ఉచితంగా చుక్కల మందు, కళ్లజోళ్లను అందజేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, నేత్రవైద్యులు ఫణీందర్‌రెడ్డి, పిహెచ్ఎన్ విమల, అప్తమాలజిస్ట్ శిరీష, ఎఎన్ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు లక్ష్మి, మేఘమాల, వార్డు ఇంచార్జ్ రాకేశ్, మాజీ వార్డుసభ్యులు దేవేందర్, సల్లూరి నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** విద్యార్థులకు సులభతరంగా అర్థం అయ్యేలా విద్యాభోధన జరగాలని ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 13 నుంచి జరుగుతున్న అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసింది. కృత్రిమ మేధస్సు ద్వారా అధ్యాపకులకు వివిధ అంశాలపై వక్తలు అవగాహన కల్పించి విద్యావివరణలో ఆచరణాత్మకంగా ముగించారు. శిక్షణ పొందిన అధ్యాపకులకు వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌పాతిమాల చేతుల మీదుగా ధృవ పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో 147 రిజిస్ట్రేషన్ నమోదు కాగా ఇతియోపి యా దేశం నుంచే గాక బెంగళూరు, చెన్నై, తిరుపతి, కాకినాడ, గుంటూరు, గౌహాతిల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు. డీన్లు డాక్టర్ విజయ్‌కుమార్, మల్లికార్జున్, కార్యక్రమ డైరక్టర్ కృష్ణాఆనంద్, సహ సంచాలకులు మనోరంజన్‌దాస్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఏయూలో శిక్షణ పొందిన అధ్యాపకులకు ధృవపత్రాలను అందజేస్తున్న వీసీ రామచంద్రం తదితరులు

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో పాసుల లొల్లి ..?

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17, ప్రభాతవార్త** కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు సంబంధించి మేడ్చల్ జిల్లాలో పాసుల లొల్లి కొనసాగుతుంది. అయితే ఈ సారి విఐపి పాసులను రద్దు చేసి ఆన్‌లైన్ దర్శనాలను బుక్ చేసుకోవటానికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సారి ఈ నెల 16వ తేదీ నుంచి 21వరకు కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సంగతి తెలిసిందే.అయితే జిల్లా అధికార యంత్రాంగ అధికారులు,సిబ్బంది కోసం డ్యూటీ పాసులను ముద్రించారు. కొందరు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మాత్రమే అందాయని చాలా మందికి పాసులు అందలేదని అందుబాటులో లేకుండ పోయాయని ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేయటం జరిగింది. అయితే ఈ విషయంలో కీసర మండల జడ్పీటిసి, జడ్పీవైస్‌చైర్మన్ బెస్త వెంకటేశ పాసుల విషయంపై జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యను కలిశారు. అయితే తన మండలంలో చాలా మంది ప్రజాప్రతినిధులకు పాసులు అందలేదని,తనకు 150పాసులు కావాలని అడిగినట్లు సమాచారం. జిల్లా అదనపు కలెక్టర్ స్పందిస్తే పాసుల గురించి తనకేమి తెలియదని చెప్పటం, ఇద్దరి మధ్య వాగ్వివాదం మాటామాటా చోటు చేసుకున్నట్లు తెలిసింది. అయితే జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఉండటంతో పాసుల కోసం పట్టుబడుతుండగ దీంతో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ నుంచి బయటకు వెళ్లిపోయినట్లు, ఈ విషయంపై జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కీసరగుట్ట బ్రహ్మోత్సవాల పాసులకు సంబంధించి ఆ ఇరువురి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. అయితే ముందుగా విఐపి దర్శనం పాసులు లేవంటూనే అధికార యంత్రాంగం కొందరికి పాసులు ఇస్తుండటంతో ఈ విషయం ప్రజాప్రతినిధుల, అధికారుల మధ్య గందరగోళానికి దారి తీసిందని చెప్పవచ్చు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు, విలేకరులు మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకవెళ్లటం జరిగింది. అయితే కీసరగుట్ట పాసులు సిద్ధం చేసినపుడు ప్రజాప్రతినిధులకు, విలేకరులకు కూడ పాసులు ఇవ్వాలని మంత్రి మల్లారెడ్డి సూచించినట్లు తెలిసింది. మంత్రి మల్లారెడ్డి సూచనలతోనే జడ్పీ వైస్‌చైర్మన్ వెంకటేశ, కీసర జాతర బ్రహ్మోత్సవాల ఇన్‌చార్జి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య వద్దకు వెళ్లినట్లు, దీనికి స్పందించిన ఆయన తమ వద్ద పాసులు లేవని అనటంతో గంటల పాటు ఉండి వేచి మంత్రి చెప్పినా పాసులు ఇవ్వరా అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. ఆ తరువాత కీసర ఆర్డీఓను కలవాలని జిల్లా అధికారులు సూచించినట్లు తెలిసింది. అయితే దాతల కోసం కొన్ని విఐపి పాసులు సిద్ధం చేసినట్లు, దీనికి సంబంధించి వివరాలు మాత్రం వెల్లడించటానికి అధికారులు ససేమిరా అన్నట్లు సమాచారం. అయితే ఇటీవల జరిగిన కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు ఎలాంటి దర్శనం, వాహనాల పాసులు లేవని తెలిపిన సంగతి తెలిసిందే. భక్తులను దృష్టిలో పెట్టుకుని ఆన్‌లైన్ ద్వారా ఈ సారి దర్శనం టికెట్లు పొందాలని సూచించటం జరిగిన సంగతి తెలిసిందే. మరీ కీసరగుట్ట పాసుల లొల్లి ఇక ఎంత వరకు కొనసాగుతుందనేది వేచి చూడాల్సిందే మరీ..ఈ సారి పాసులు అంటూ లేవని తెలుపటం, కొందరికి దాతల పేరుతో పాసులు అందుతున్నాయన్న విషయం గందరగోళంగ మారింది.

## అతివేగంతో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన జీప్

### సంఘటన స్థలంలోనే ట్రాక్టర్ డ్రైవర్ మృతి



**మొయినాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మహేంద్రా తార్ జీప్‌ను అతీవేగంతో డ్రైవ్‌చేస్తు వెల్లి ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృత్తి చేందిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి సోదరుడు అనంతప్ప, తండ్రి రామప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని తమ్ముడు కిందికేరి రాములు (42) వృత్తి డ్రైవర్ ,గత్పి గ్రామం, దామరిగిద్ద మండలం, నారాయణపేట జిల్లా,కు చెందిన వ్యక్తి ఇతను గత 3డు సంవత్సరాల క్రితం మొయినాబాద్‌కు బ్రతుకుదెరువు కోసం వచ్చి, మొయినాబాద్‌లోనే ట్రాక్టర్ బేరింగ్ నెం టి.ఎస్.06,యూబి.9722 గల వాహనాన్ని నడుపుతూ జీవనం సాగిస్తున్నారు, తేది గురువారం 16,02,2023 ఉదయం 9:30గంటల సమయానికి మొయినాబాద్ నుండి అమ్డాపూర్ గ్రామానికి ట్రాక్టర్ నడుపుతూ వెళ్తుండగా మార్గమద్యలో మొయినాబాద్ హోండా షోరూం, దగ్గరిగిరాగానే వెనకాల నుండి టిఎస్. 07సి.జి. టి.ఆర్ 3784 గల మహేంద్రాతార్ వాహణ డ్రైవర్ అతీవేగంతో అజాగ్రతగా నడుపుకుంటు వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో ట్రాక్టర్ నడుపుతున్న రాములు ట్రాక్టర్‌పై నుండి మద్యలో క్రిందపడిపోవడంతో ట్రాక్టర్ టైరు అతని పై నుండి వెల్లి అక్కడికక్కడే మృతిచెందాడు, పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

### కొత్త ఫార్మాట్‌తో సిసిఎల్ టి20 మ్యాచ్‌లు

**నాగారం ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) 2023 మునుపెన్నడూ లేనంతగా మరింత వినోదాత్మకంగా ఉంటుందని వాగ్దానం చేసే అద్భుతమైన సీజన్‌తో తిరిగి వచ్చింది.సరికొత్త ఫార్మాట్‌ను పరిచయం చేసేందుకు సిద్ధమైంది.క్రికెట్ చరిత్రలోనే మొదటిసారిగా టి20 మ్యాచ్ 10 ఓవర్ల 2 ఇన్నింగ్స్‌లలో ఆడనున్నారు.ఈ సరికొత్త ఫార్మాట్‌లో చలనచిత్ర పరిశ్రమలకు చెందిన ఎనిమిది టీమ్‌లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. సిసిఎల్ 2023 క్రౌన్ దక్కించుకోవడానికి ఎనిమిది రాష్ట్రాల నుంచి సినిమా తారలు పోటీ పడుతున్నారు.ఫిబ్రవరి 18వ.తేది నుంచి హైదరాబాద్‌తో పాటు పలు నగరాలో ఈ పోటీలు జరగనున్నట్లు మార్చి 19న ఫైనల్ పోరు జరుగుతుందని వెల్లడించింది.

## అన్నారంలో వైభవంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



అన్నారంలో స్వామివారి పల్లకిసేవ ఊరేగింపు

**కొడంగల్,ఫిబ్రవరి 17ప్రభాతవార్త** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శుక్రవారం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా కొనసాగింది.గ్రామ సర్పంచ్ టీ.అనిత అద్వర్యంలో స్వామివారి పల్లకి సేవ,హోమం తదితర పూజా కార్యక్రమాలు భక్తుల కొలాహలం మద్య కొనసాగింది.అంతకుముందు గ్రామస్దులు గ్రామంలో భక్తిశ్రద్దలతో స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు కొనసాగింది.అర్చకులు లక్ష్మీనారాయణ జ్యోషి ఆధ్వర్యలో వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామివారి కళ్యాణోత్సపం జరిపించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా స్వామివారి ఆలయ ప్రాంగణంలో తాండూర్ మున్సిపల్ మాజీ వైస్‌చెర్మేన్ విజయలక్ష్మీ,గ్రామ సర్పంచ్ అనిత,గ్రామస్దులు నాగేంద్రమ్మ,వరమ్మ తదితరులు కలిసి మామిడి మొక్కలను నాటారు.కార్యక్రమంలో గ్రామస్థులు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి



ఘట్‌కేసర్ నర్సరీలో మొక్క నాటి నీరు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మున్సిపల్‌లో పచ్చధనం-పరిశుభ్రత పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. మున్సిపల్ పరిధి 10వ వార్డు కొండాపూర్ రోడ్డు వద్ద ఉన్న హరితహారం నర్సరీలో ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. పట్టణంలోని అన్ని వార్డులో విరివిగా మొక్కలు నాటి పచ్చని వాతావరణ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సల్లూరి నర్సింగ్‌రావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ రాకేశ్, వార్డుఇంచార్జ్ శంభుప్రసాద్, నాయకులు పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మస్థైర్యంలో పరీక్షలు రాయాలి




ఘట్‌కేసర్‌లో జరిగిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మోటివేటర్ సతీష్, ట్రస్మ ప్రతినిధులు, టీచర్లు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** పదవతరగతి విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా శ్రద్దగా రాయాలని మోటివేటర్ డాక్టర్ ఎ.సతీష్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని నారాయణగార్డెన్స్‌లో శుక్రవారం ఎస్ఎస్‌సీ 2022-23 విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రికగ్నైజ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సతీష్ విచ్చేసి విద్యార్థులకు పరీక్షల నిర్వహణ, రాసే విధానం, సమయపాలన, జవాబుల ప్రయత్నం తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిధిగా శివరాత్రి యాదగిరి, గౌరవ అతిధిగా జె.నాగరాజు, పిఎల్ఎన్.రెడ్డి, జావేద్‌హుస్సేన్‌లు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా మోటివేషన్ చేయడంపై అభినందించారు. ఈసందర్బంగా నిర్వహకులు వక్తలు, టీచర్లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల ట్రస్మ బృందం అద్యక్షులు పి.అంజన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వై.రాజశేఖర్, కార్యదర్శి ఎన్.కృష్ణమూర్తి, కోశాధికారి ఆర్.వెంకటప్రసాద్, టీచర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సర్పంచ్

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో మండల పరిధిలోని పెద్దచెప్యాల బిజెపి సర్పంచ్ మాచాపురం లక్ష్మీ యాదగిరి శుక్రవారం అ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్బంగా మంత్రి హరీశ్‌రావు సర్పంచ్ లక్ష్మీ యాదగిరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, దౌల్తాబాద్ పార్టీ మండల అధ్యక్షులు రణం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



మంగళపల్లిలో స్వపరి పాలన జరుపుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. స్వపరి పాలన కార్యక్రమంతో పాఠశాల ఆవరణ సందడి నెలకొన్నది. విద్యార్థులు ఆకర్షణీయమైన దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. కాగా స్వయం పాలనలో ఎంఈఓగా అబులేష్, ప్రధానోపాధ్యాయునిగా నందిని వ్యవహరించి పాలనను పర్యవేక్షించారు. స్వపరి పాలనను తిలకించిన గ్రామస్థులు ఒకరోజు ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన ముగింపు వేడుకలలో పాఠశాల నిర్వహకులు ఒకరోజు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలివేలు, ఉపాధ్యాయులు బన్సిలాల్, రాంచందర్, హన్మంతు, శ్రీను తదితరులు ఉన్నారు.

## పోలెపల్లిలో ప్రారంభమైన కంటి వెలుగు



కంటి పరీక్షలను పొందుతున్న ఎంపిటీసి దోనాదుల కుమార్

**ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలెపల్లి ఎంపిటీసి దోనాదుల కుమార్ అన్నారు. ఆరోగ్య తెలంగాణ సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్యశాఖను బలోపేతం చేయడానికి వేల కోట్ల నిధులను వెచ్చిస్తున్నారని కొనియాడారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో శుక్రవారం మొదలైన కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ ఎంపిటీసి దోనాదుల కుమార్ హాజరై కంటి పరీక్షలు చూయించుకున్నారు. వైద్య బృందం మండల వైద్యాధికారి పరీక్షిత్ హెచ్ఈఓ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో నిపుణులు నవీన్ శిబిరానికి హాజరైన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. తొలిరోజు దాదాపు 141 మంది శిబిరానికి హాజరై కంటి పరీక్షలు పొందారు. అందులో దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించి అవసరమైన రీడింగ్ అద్దాలు పంపిణి చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పురష్కరించుకుని కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం



వెంకమ్మగూడ శివారులో బండపై కొలువైన పురాతన మల్లీఖార్జున స్వామి దేవాలయం



బుగ్గోనిగూడలో వేడుకలకు సిద్ధమైన శ్రీ కాశీ విశ్వనాథాలయం

**నందిగామ ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని నందిగామ మండలంలో పలు శివాలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. వెంకమ్మగూడలో కొలువైన (బండమీద జాతర) శ్రీ మల్లీఖార్జున స్వామి దేవాలయం, బుగ్గోనిగూడలో ఇటివలే ప్రారంభించిన శ్రీకాశీ విశ్వనాథ్ సతీ సమేత ఆలయం, లింగమూర్తుల వాగుల్లో కొలువైన శివలింగాన్ని, నర్సప్ప గూడలో వెంకటగిరి కొండపై వెలిసిన శివుని విగ్రహా పరిసర ప్రాంతాలను ఉత్సవాలకు సిద్ధమైయ్యాయి. శని, ఆదివారాలల్లో వివిధ పూజా కార్యక్రమాలుంటుయని ఆలయాల భక్తబృందం నిర్వహకులు తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మల్లప్పగుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు



**తలకొండపల్లి ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే సర్వశుభాలు కలుగుయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలోని మల్లప్పగుట్ట శ్రీ మల్లికార్జున స్వామిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పివైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఆమనగల్ వైస్ ఎంపిపి జక్కు అనంత్ రెడ్డి, పెద్దాపూర్ సర్పంచ్ గోరేటి శ్రీనివాస్, తలకొండపల్లి మండల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి , రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):** పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులుగ వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించారు. డీఈఓగా అరుణ్, ఎంఈఓగా గీతిక, ప్రధానోపాధ్యాయుడిగా మల్లేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు

# పండుగలా ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లులో జరిగిన కెసిఆర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్



షాబాద్‌లో రక్తదానం చేస్తున్న ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఆపార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, జన్మదిన కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి సందడి చేశారు. ఆమనగల్లు మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, మున్సిపాలిటీ పార్టీ కన్వీనర్ నేనావత్ పత్యనాయక్‌ల నేతృత్వంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జడ్పిటిసి అనురాధపత్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టనారాయణ, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ఠాకూర్ బాలాజీసింగ్, వెల్దండ జడ్పిటీసి విజితారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనారు, బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చుక్క నిరంజనగౌడ్, గుత్తి బాలస్వామి, సయ్యద్ ఖలీల్, కమటం వెంకటయ్య, వడ్డె వెంకటేష్, సోనశ్రీనునాయక్, గుమ్మకొండ రాజు, సరితపంతునాయక్, రూపం వెంకట్‌రెడ్డి, రమేశ్‌నాయక్, వస్పుల రంజిత్, ఎంగలి బాలకృష్ణ, వస్పుల సాయిలు, మల్లేశ్‌నాయక్, శంకర్‌నాయక్, కొమ్ము ప్రసాద్, విఠాయిపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో కలిసి ఎంపిపి వేడుకలు.....**

ఆమనగల్లు మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎంపిపి నేనావత్ అనితవిజయ్ విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలకు వైస్ఎంపిపి జక్కు అనంతరెడ్డి, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులను ఆహ్వానించి కేక్ కట్ చేసి సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు కేక్‌తోపాటు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, విజయ్ రాథోడ్, ఎంపిడిఓ ఫరూఖ్‌హుస్సేన్, ఎంపిఓ శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ రమేశ్‌నాయక్, కుమార్, కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిల్లెల సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పద్మ నర్సింహ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అంజయ్య, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

**వెల్జాల్ గ్రామంలో :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను వెల్జాల్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ రైతు సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**మెదక్‌పల్లిలో :** మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్ హాజరై చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దరణీ శివశంకర్ రెడ్డి, గ్రామ నాయకులు దరువుల శంకర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దరువుల వెంకటేష్, రైతు కమిటీ అధ్యక్షుడు సత్యానారాయణ గౌడ్, నాయకులు తిక్కల సత్యం, మార్చే దశరథం, సానమోని శ్రీను, వార్డు సభ్యులు ఎడ్ల చెన్నయ్య, శ్రీశైలం, మాజీ సర్పంచ్ పెంటయ్య గౌడ్, గ్రామస్థులు తిరుమణి అంజయ్య, గణేష్, అలువాల అంజయ్య గౌడ్, రాములయ్య తదితరులు ఉన్నారు.

**గట్టుఇప్పలపల్లి గ్రామంలో :** గట్టుఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం కెసిఆర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక సర్పంచ్‌లు జయమ్మ, వెంకటయ్య, చంద్రయ్య, అలివేలమ్మ, హైమావతి రమేష్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, రేణు రెడ్డి, కృష్ణయ్య, మచందర్, ఏదుల రాజు, జంగయ్య, వైద్య సిబ్బంది, పద్మ, తదితరులు ఉన్నారు.

**పడకల్ గ్రామంలో :** పడకల్ గ్రామంలో కెసిఆర్ జన్మదిన ఘనంగా నిర్వహించారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్, ఉప సర్పంచ్ తిరుపతి, సత్య పాల్గొని కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

**జంగారెడ్డిపల్లి :** జంగారెడ్డిపల్లి గ్రామంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎంపిపి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేవారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌళి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పేదలకు పండ్లు, బెడ్లు పంపిణి చేశారు. రాష్ట్ర అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరిన్ని జరుపుకు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు. పిఏసిఎస్ డైరెక్టర్ జబ్బార్, అక్రమ్, దూలయ్య, వెంకటేష్, అజ్మీరి, తదితరులు పాల్గొన్నారు.

**కొత్తూర్ మండలంలో**

**కొత్తూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తూర్ పురపాలక పరిధిలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కోస్గి భగవద్గీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని కేక్‌కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌ను పంపిణీ చేశారు. ఈసందర్బంగా దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.... దేశంలోని తిరుగులేని నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్‌రెడ్డి, బ్యాగరి యాదయ్య, రవినాయక్, సిటీ కేబుల్ వెంకటేష్, శివకుమార్, జోగు బాల్‌రాజ్, కర్రోళ్ల లక్ష్మయ్య, శ్రావణ్, అక్కినేనిగూడ నరేందర్, శ్రీనుచారి, నరసింహ, మేకల రాఘవేందర్, ప్రవీణ్, బండి రాము, బండి సాయి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించిన సీఎం కేసీఆర్ గొప్ప పోరాట యోధుడని జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలెయాదయ్య తెలిపారు. శుక్రవారం షాబాద్‌లో జడ్పిటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు ట్రైస్కూటీలు పంపిణీ చేసి, రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో దామోదర్, సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, నాయకులు నక్క శ్రీనివాస్ గౌడ్, మహేందర్‌రెడ్డి, ప్రభాకర్, ప్రభాకర్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, ఫిబ్రవరి17, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ సేవలు రాష్ట్రానికేకాకుండా దేశానికి కూడా అవసరం ఉందని జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మయాదయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిదిలోని వివిధ గ్రామాలలో ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకోని ఊరు రా, వాడ వాడ సంబరాలు జరుపుతు ఘసంగా నిర్వహించారు. ఉదయం ముందుగా జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్ష కార్యర్శిలు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చ బాష, కేస్లీ తండాలో సర్పంచ్ మారు అధ్వర్యంలో కెక్‌క ట్‌చెసి మీఠాయిలు, పండ్లు ఫాలాలు పంచిపెట్టి సంబరాలు జరిపారు. అనంతరం యాచారం ప్రాథమిక అరోగ్య కేంద్రంలో రోగులకు వృద్దులకు చిన్నారు లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్‌చైర్మన్ కారింగ్ యాదయ్య, ఎఎంసి డైరెక్టర్‌లు తలారి మల్లేష్, శంకర్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టి నాయకులు చిన్నోల్ల యాదయ్య, బోడ కృష్ణ, యాదయ్యగౌడ్, కాజుమహ్మద్, మండలి గోపాల్, సంగెం రాజు, తలారి సంపత్, పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** తెలంగాణ ఉద్యమంతో అలుపెరుగని పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని తానై ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెలేన అంజయ్యయాదవ్ కొనియాడారు. శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కారించుకొని షాద్‌నగర్ బ్లాక్ వద్ద ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అధ్యక్షతన కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అంతకుముందు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం కొందుర్గు బస్టాండ్‌లో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, విండో చైర్మన్ దామోదర్‌రెడ్డి, నాయకులు ఎదిరా రామకృష్ణ, సర్పంచులు సంఘం అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, కారుకొండ యాదగిరి, గోపాల్‌నాయక్, సంజీవ్‌కుమార్, దర్గా రాంచంద్రయ్య, చిప్ప చంద్రశేఖర్, గూడెం జీమయ్యలతో పాటు సర్పంచులు రాంరెడ్డి, రాజామోని లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల మండలంలో**

**కడ్తాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కడ్తాల మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండల అధ్యక్షులు కంబల పరమేశ్ ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు కార్యకర్తల సమక్షంలో హైదరాబాద్, శ్రీశైలం జాతీయ రహదారి పక్కన కేక్ కట్‌చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, ఎంపిపి కమ్లిమొత్తనాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి ఆనంద్, జిల్లా రైతు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన నాయకులు హన్మనాయక్, సర్పంచ్‌లు యాదయ్య, లోకేష్, నరసింహగౌడ్, సులోచన సాయిలు, తులసి రామ్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు లచ్చిరాంనాయక్, బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, లయక్ అలీ, జంగిర్ అలీ, నర సింహ, రామకృష్ణ పాల్గొన్నారు.

# సుధీర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

## -ప్రజాప్రతినిధులు, నేతల సన్మానాలు



మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ సంగీతా ప్రభాకర్‌రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డికి ఘట్‌కేసర్ మున్సిపల్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే- బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుధీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్, గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఆయన నివాసానికి వెళ్లి సన్మానాలు చేసి కేక్‌కట్ చేసి తినిపించారు. సుధీర్‌రెడ్డిని శాలువా, పూలదండలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి-ఆర్‌బిఎస్ జిల్లా సభ్యురాలు చంద్రకళ దంపతులను శాలువా, పూలదండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఉపసర్పంచులు, మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వార్డుసభ్యులు, నాయకులు సుధీర్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పీ సీఈఓ బి.దేవసహాయం, ఎంపిడిఓ వై.అరుణ, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వైస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, ఎంపిటిసి మలిపెద్ది వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, మాజీ సర్పంచులు మెడబొయిన వెంకటేష్, దేశం బాల్‌రాజ్‌గౌడ్, ఎంపిటిసిలు కందుల కుమార్, మంకం రవి మేకల నర్సింగ్‌రావు, జంపాల రమేశ్, నాగుల రమేశ్, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జడిగె రమేశ్, గ్యార వెంకటేశ్, ఆర్‌బి ఎస్ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్షలు పుణ్యదాయకం



ఇరుముడి కడుతున్న గురుస్వామి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త):** భక్తులు శివదీక్షలు చేయడం ఎంతో పున్యదాయకమని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరాగూడ మండలంలోని పద్మారం గ్రామంలో శివదీక్షలు చేస్తున్న స్వాములకు ఇరుముడి కట్టి శ్రీశైలం సాగనంపారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివస్వాములు ఇరుముడితో శ్రీ భ్రమరాంభసమేత మల్లికార్జునస్వామి సన్నిదికి బయలుదేరి వెల్లారు. శివస్వాములు ఇరుముడి స్వామివారికి అర్పించి శివరాత్రి పర్వదినాన మాల విసర్జన చేయాలని గురుస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, సుభాష్, హరీష, అంజస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మైసిగండి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కడ్తాల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలంలోని మైసిగండి శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానంలో గల శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వనాథ స్వామి మహాశివరాత్రి మహోత్సవాలు శుక్రవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాశీ విశ్వనాథ స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు విఘ్నేశ్వరపూజ, ధ్వజారోహణం, స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకమును భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టు సిరోలి పంతునాయక్, ప్రధాన అర్చకులు మందారం యాదగిరి, ట్రస్టు సభ్యులు ఆర్‌పి భాస్కర్, ఆలయ సిబ్బంది చంద్రయ్య, దేవేందర్, కృష్ణయ్య, శ్రీనివాస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**కొడంగల్, ఫిబ్రవరి 17ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని శ్రీబాలాజీ కేజీ ఉన్నత పాఠశాలలో విద్యార్దులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం స్వరాష్ట్రం స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్దులే ఉపాద్యాయులుగా మారి తోటి విద్యార్దులకు చక్కటి బోధనతో అలరించారు. డీఈఓగా వి.మౌనిక, డిప్యూటీ ఈఓగా సాయి కీర్తన, ఎంఈఓగా శివరాథోడ్. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా జస్వంత్‌కుమార్‌లతో పాటు 18 మంది విద్యార్దులు ఉపాద్యాయులుగా వ్యవహరించారు. అనంతరం సాయంత్రం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వయం పరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబర్చిన విద్యార్దులను పాఠశాల జాయింట్ సెక్రటరీ లోకూర్తి జయతీర్థాచారీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటప్ప, ఉపాద్యాయులు జ్యోతి, పద్మమ్మలతో పాటు విద్యార్దులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కొడంగల్, ఫిబ్రవరి 17ప్రభాతవార్త** పేద ప్రజలకు కర్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకు ముఖ్యమంత్రి సహయ నిధి ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్దానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, కోస్గీ, బొంరాస్‌పేట్, మద్దూర్, దౌల్తాబాద్ మండలాల పరిధిలోని 51 మందికి మంజూరైన రూ.16,89,800 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా కొడంగల్ మండలంలోని 7 మంది లబ్దిదారులకు గాను రూ.2లక్షల 6వేల400, దౌల్తాబాద్ మండలంలో 11 మంది లబ్దిదారులకు గాను రూ.3లక్షల57వేల500, బొంరాస్పేట మండలంలో 11 మంది లబ్దిదారులకు గాను రూ.4లక్షల15వేల600, కోస్గీ మండలంలో 8మంది లబ్దిదారులకు గాను రూ.3లక్షల44వేల300, మద్దూర్ మండలంలో 14మంది లబ్దిదారులకు గాను రూ.3లక్షల66వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసుదన్ యాదవ్, గోడలరాంరెడ్డి, సయ్యద్ అంజద్, నరోత్తం రెడ్డి, కోట్ల యాదగిరి, మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్దన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెకు ్కలను అందిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

## ఈత చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- కడెంపల్లి శ్రీనివాస్**



ఈత చెట్లను నరికిన స్థలాన్ని పరిశీలిస్తున్న కడెంపల్లి శ్రీనివాస్, తదితరులు

**కొందుర్గు, ఫిబ్రవరి 17, (ప్రభాతవార్త) :** ఈత చెట్లను దౌర్జన్యంగా నరికివేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని రేగడి చిల్కమర్రి గ్రామంలో రాజేందర్ గౌడ్ అనే రైతు బూములలో ఈత చెట్లను వెంచర్ సిబ్బంది దౌర్జన్యంగా నరికివేసి దగ్ధం చేసిన స్థలాని ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి అబ్కారి, రెవెన్యూ శాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. చెట్లను నరికి వేసిన వెంచర్ యాజమానులపై చర్య తీసుకోకుంటే అందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట గౌడ సంఘం నాయకులు బంటారం బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఉరివేసుకుని మృతి

**షాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** అనారోగ్యంతో వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు నాగర్‌కుంట గ్రామానికి చెందిన చిర్ర నర్సింలు(32) పుట్టుకతోనే శరీరమంతా కంతులు ఉన్నాయి. ఎన్ని ఆసుపత్రులు తిరిగి చూయించిన ఫలితం లేకపోవడంతో అతని వయసు పెరిగే కొద్ది కంతులు పెద్దవిగా అయ్యాయి. బాధ భరించలేక శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరివేసుకుని మృతి చెందాడు. అన్న, చిర్ర రాంచెంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

